

సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం 23-2-2026 | పేజీలు : 10



# వెనుకబడిన బాలికలకు వెలుగుదీపాలుగా కస్తూర్బా విద్యాలయాలు



## వెల్దుర్తిలో క్షేత్రస్థాయి పర్యటనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టమైన ఆదేశాలు

గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల బాలికలకు నాణ్యమైన విద్యను అందిస్తూ, చదువుకు దూరమైన అనేక జీవితాల్లో ఆశాకిరణాలుగా నిలుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల పనితీరును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రశంసించారు.

ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వెల్దుర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, హాస్టల్ నిర్వహణ, స్టోర్‌రూం పరిస్థితులు, నిత్యావసర సరుకుల నిల్వలను సమగ్రంగా పరిశీలించారు.

2లో





# నూతన కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి



కల్హే ర్.22.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లా లోని మండల కేంద్రము లోని కల్హే ర్ జామే మస్జీద్. ఆవరణలో మరియు పరిసరాల గ్రామాల లో భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి డాక్టర్ మాలన అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతిని నిర్వహించారు ఆయన తన బారిష్టర్ విధులను వదిలి. భారతదేశ స్వతంత్ర సమరయ యుద్ధం కొరకు తనమాన ప్రాణ సంపదనను అన్ని గంగా ప్రవాహంల వదిలివేసి నాటి పండిత జవహర్లాల్ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ మహాత్మా గాంధీ బాలగంగాధర్ తిలక్ వంటి సమర మహాయోధుల వెంట దేశ స్వతంత్ర సమర రంగంలో పాల్గొన్న మహానుభావుడు. భారతదేశ అభివృద్ధి కొరకు భాషా.ప్రాంతీయ భేదం లేకుండా అందరికీ విద్య అందించాలని సంకల్పంతో ఆనాడు దేశ అభివృద్ధి కొరకు తోడపడిన మహానుభావుడు అని స్థానిక వక్తలు యువకులు తదితరులు కొనియాడారు.ఆయన సేవలను కొనియాడారు. జైహింద్ జై జవాన్ జై కిసాన్ భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదం పై నడిచిన వ్యక్తి అని మౌలానా మొహమ్మద్ రఫీ తెలిపారు.

## ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేభూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ పిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కుమారుడు అనురాగ్ రెడ్డి వివాహ వేడుక హైదరాబాదులోని వట్టి నాగుల పల్లి ఫంక్షన్ హాల్లో వివాహంఘనంగ జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి మాజీఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశరు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ ఎంపిటిసి అంజిరెడ్డి, మల్గొండ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

## ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పూర్తి సదుపాయాలు.. వైద్య సేవల్లో లోపాలు ఉంటే కఠిన చర్యలు.. ఆసుపత్రులపై కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టమైన హెచ్చరిక





వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22:ఆదివారం వెల్దుర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి రిజిస్టర్లు పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సవివరంగా సమీక్షించారు.గర్భిణీలకు అవగాహన ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారిని గుర్తించి ప్రతి నెలా ఉచితంగా మందులు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందికి సూచించారు.ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెనుకబడిన బాలికలకు వెలుగుదీపాలుగా కస్తూర్బా విద్యాలయాలు



వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22 గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల బాలికలకు నాణ్యమైన విద్యను అందిస్తూ, చదువుకు దూరమైన అనేక జీవితాల్లో ఆశాకిరణాలుగా నిలుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల పనితీరును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రశంసించారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వెల్దుర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, హాస్టల్ నిర్వహణ, స్టోర్‌రూం పరిస్థితులు, నిత్యావసర సరుకుల నిల్వలను సమగ్రంగా పరిశీలించారు.విద్యార్థులకు అందించే భోజనం నాణ్యంగా, పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు.సరఫరా ఏజెన్సీలు కచ్చితంగా నాణ్యమైన వస్తువులనే అందించేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం అందించాలన్న దానిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.విద్యార్థులతో నేరుగా మమేకమై, బోధన విధానం, హాస్టల్ సదుపాయాలు, మౌలిక వసతులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు.రాబోయే బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి విద్యార్థి 10 జీపీఏ సాధించేలా ఉపాధ్యాయులు సమగ్ర వ్యూహంతో ముందుకు సాగాలని స్పష్టంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి

## -ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు/ప్రజాజ్యోతి అమీన్ పూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని ఫ్రైడ్ పార్క్ కాలనీ లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సంస్కరణలలో భాగంగా ఇటీవల అమీన్ పూర్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో విలీనం కావడం జరిగిందని తెలిపారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు కేటాయించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన జనాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, ఉపేందర్ రెడ్డి, గోపాల్, తలారి రాములు, అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టు చేసిన పోలీసులు

## రాజాసింగ్ విడుదల చేయాలని పేట బిజెపి హిందూ సంఘాల నాయకుల నిరసన.

### మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఎమ్మెల్యే రాజాసింగ్ హైదరాబాద్ కు తరలించిన పోలీసులు

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి బాన్సువాడ లో జరుగుతున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా హైదరాబాదు నుండి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వెళ్తున్నారని సమాచారం అందడంతో మెదక్ జిల్లా డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట పట్టణ సమీపంలోని కింగ్స్ 9 రెస్టారెంట్ వద్ద ఆదివారం పోలీసులు రాజాసింగ్ అరెస్టు చేసి పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్కు తరలించారు. దాదాపు ఉదయం 10:30 నిమిషాలకు గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ను పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారని విషయం తెలవడంతో పెద్ద శంకరంపేట్ మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. హిందూ సంఘాల బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పేట పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి రాజా సింగ్ విడుదల చేయాలని ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పెద్ద శంకరంపేట ప్రధాన రహదారిపై అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై హైదరాబాదు నుండి పిట్లం బిచ్కుంద వైపు వెళ్తున్న బస్సు ఆగి ఉండడంతో ఆందోళన చేస్తున్నవారు పిట్లం బిచ్కుంద బస్సు అద్దంపై చేతితో పగలగొట్టడం తో బస్సు అద్దాలపై కొంచెం పగులు ఏర్పడ్డాయి. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ను పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ నుండి పోలీసులు హైదరాబాద్ కు తరలిస్తుండగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ తాను నిర్మల్ జిల్లాలోని ఓ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు వెళ్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేసి పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారని వివరించారు. ఈ సందర్భంగా మిమ్మల్ని అందరిని కలిసి నందుకు కార్యకర్తలు అందరికీ కరచాలనం చేస్తూ అందరిని కలవడం సంతోషం కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, శంకరంపేట, అల్లాదుర్గం రేగోడు ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి, శంకర్ , పోచయ్య పోలీస్ సిబ్బంది ఉన్నారు



# భౌతిక రసాయన శాస్త్ర జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయండి

## ఫిజికల్ సైన్స్ ఫోరం మెదక్ డివిజన్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి



మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 22: మెదక్ జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు నిర్వహించబోయే భౌతిక రసాయన శాస్త్ర జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు మెదక్ డివిజన్ అధ్యక్షులు ఎల్ . మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటన తెలిపారు.. జిల్లాస్థాయిలో నిర్వహించే ఈ టాలెంట్ టెస్టు లో జిల్లాలోని మండల స్థాయిలో ఈ నెల 18వ తేదీన నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో జరిగే పాల్గొని విజయవంతం చేయగలరని మెదక్ జిల్లా భౌతిక రసాయన శాస్త్ర ఫోరం బాధ్యులు ఎల్ మల్లారెడ్డి మహిళా ప్రతినిధులు , పుష్పలత, రజిని, భాగ్యలక్ష్మి, ఇందిర, ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.. జిల్లాస్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థులు ఈనెల 28 వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ జిల్లా స్థాయి టాలెంట్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాధికారి విజయ , జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకాడమిక్ మోనిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొననున్న ట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ పి అనురాగ్ రెడ్డి వివాహంలో గుఱ్ఱపు మచ్చేందర్





నారాయణఖేడ్ (ప్రజా జ్యోతి)నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కుమారుడు డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి వివాహాశీ హైదరాబాద్ లోని వట్టినాగుల పల్లిలో గల హై వన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. వివాహ కార్యక్రమనికి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ బృందం నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, నారాయణఖేడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రారం మాజీ సర్పంచ్ ప్రభాకర్, నారాయణఖేడ్ ఎ ఎం సి మాజీ వైస్ చైర్మన్ భాషిద్, సంగారెడ్డి జిల్లా సాగర సంగం గౌరవ అధ్యక్షులు కృష్ణాపూర్ మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నమ్లిమేట్ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ పుండ్లిక్, సీనియర్ నాయకులు ముంతాజ్,చిమల్పాడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బస్వరాజ్ పటేల్,బోరంచ నాయకులు నర్సింలు, బెల్లాపూర్ నాయకులు బస్వరాజ్ పటేల్,నారాయణఖేడ్ మున్సిపల్ నాయకులు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రమేష్‌కు ఆవుల రాజిరెడ్డి ఆర్థిక సహాయం



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22: శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన గూనే గారి రమేష్ కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి రమేష్‌ను పరామర్శిం చారు.ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసి,జరుగుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. డయాలసిస్ చికిత్స సజావుగా కొనసాగేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చిన ఆయన,చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అంద జేశారు. రమేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.అలాగే వారి పిల్లలు చదువులు పూర్తి చేసుకున్న అనంతరం ఉద్యోగ అవకాశాల కోసం సహకరిస్తానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా గ్రామ ఉపసర్పంచ్ భవన గారి శ్రీనివాస్ తన సొంత నిధుల నుండి హాస్పిటల్ ఖర్చుల కోసం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామ ప్రజలు ఈ సహాయాన్ని అభినందిస్తూ,రమేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## పిల్లుట్లలో ఘనంగా మల్లన్న-ఎల్లమ్మ జాతర ప్రారంభం...

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22: శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ఆదివారం ప్రారంభమైన మల్లన్న,ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఘనంగా ఆరంభమ య్యాయి. జాతర తొలి రోజు సందర్భంగా గంగకు బయలుదేరిన యాదవ సంఘం సభ్యులు,ఒగ్గు కళాకారులు సంప్రదాయ వేషధారణలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు,పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు,అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్, గ్రామ ఉపసర్పంచ్ గొల్ల స్వామి,వార్డు సభ్యులు గొల్ల బిక్షపతి, పిల్లి మధు, సీనియర్ నాయకులు బబ్బురి వెంకటేశం, పెద్దపులి అంజనేయులు,గుర్రాల బాలేష్ హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,యువ నాయకులు దినేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహులు, యూత్ ఉపాధ్యక్షులు రవీందర్, యువ నాయకులు పిల్లి సుధాకర్,సంగ్ర విష్ణు,వినయ్ గౌడ్, బండారి శ్రీకాంత్. గ్రామ పెద్దలు,ఆడపడుచులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జాతర వేడుకలలో పాల్గొన్నారు భక్తుల కోలాహలంతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడింది.

## కుమ్మెర ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డిమాండ్



నారాయణఖేడ్ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) సంగా రెడ్డి జిల్లా: కుమ్మెర ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవా లని, న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా మానవ హక్కుల ఉద్యమం చేపడతామని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓంప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ ఖైసర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఈ నెల 21న జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు నెలల పసికందును నిర్దాక్షిణ్యంగా తొక్కి చంపడం, మహిళలపై విచక్షణా రహితంగా దూషిస్తూ దాడి చేయడం మానవత్వానికే మచ్చని అన్నారు. ఇది కేవలం ఒక కుటుంబంపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సమాజంలోని మానవ హక్కులపై జరిగిన దారుణ ఉల్లంఘన అని వారు పేర్కొన్నారు. నిరపరాధ శిశువు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, మహిళల గౌరవాన్ని తొక్కేలా ప్రవర్తించడం అసహ్యకరమని ఖండించారు. నిందితులపై వెంటనే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుని, వేగవంతమైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, రక్షణ కల్పించాలని కోరారు. న్యాయం జరగకపోతే రాష్ట్ర, జిల్లా స్థాయిలో మానవ హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు నిర్వహించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. సమాజంలో శాంతి, భద్రత, మహిళల గౌరవం కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం



సదాశివపేట ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి: పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనం నందు నూతనంగా ఎన్నుకోబడిన పద్మశాలి కౌన్సిలర్లుఒకటవ వార్డు న్యాలం అర్జున్ ఫణి కృష్ణ .నాగుల మానెమ్మ రాములు. వైద్యం ప్రియాంక పవన్ కుమార్. బిట్ల నికిత ప్రేమ్ కుమార్. లతోపాటు 26వ వార్డు వీరశైవ లింగాయత్ కౌన్సిలర్ అపర్ణ శివరాజ్ పాటిల్ ను ఆదివారం బీజీగా పద్మశాలి సేవా సమాజం అధ్యక్షుడు మేకల జనార్దన్. చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతా ఆనంద్ కుమార్. మరియు నాలుగు కేరీళ కుల దైవాలు పాతకేరి అధ్యక్షుడు చిల్వరి రవి కార్యదర్శి కొంగరి ప్రభు .కోస్గి నర్సింలు. గొల్ల కేరి అధ్యక్షుడు గుజ్జరి ఆంజనేయులు. కార్యదర్శి మధునాల నర్సింలు. హట్కరి పేట అధ్యక్షుడు అడ్డగట్ల మనోహర్ కార్యదర్శి ఎన్నం మల్లేశం లోపలి కోట అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ కార్యదర్శి విజయ్ కుమార్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం చికుర్తి అంబయ్య గాజుల కృష్ణ భీమనపల్లి నర్సింలు చిలువరి మల్లేష్ సోమశంకర్ మధునాల నర్సింహులు మేనేజర్ చిలువరి వెంకటేశం గోనె శంకర్ కృష్ణ నాగుల విజయకుమార్ సగంరాములు, శ్రీనివాస్ కోట రవీందర్ విశ్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు నిమ్మాయిల మల్లేశం చింతా జనార్దన్ పద్మా మాణిక్యం వైద్యం శ్రీశైలం ప్రభాకర్ శ్రీనివాస్ మల్లేశం నర్సింలు, రుమాల కృష్ణ చింత ఆదర్శ కుమార్ నాగారం రాము పండాల జగన్నాథం చింతశేఖర్ నాగారం శివశంకర్ తదితర సభ్యులు హాజరై కౌన్సిలర్లను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ. రానున్న రోజులలో పద్మశాలి కుల బాంధవులు రాజకీయ రంగాల్లో ఎదిగి మరెన్నో ఉన్నత స్థాయి పదవులు దక్కించుకొని పద్మశాలిల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు. బంధువులు. పద్మశాలి కౌన్సిల్ సభ్యులను సన్మానించిన పద్మశాలి సంఘం చేనేత సహకార సంఘం నాయకులు. 26వ వార్డు అపర్ణ శివరాజ్ పాటిల్ ను సన్మానిస్తున్న పద్మశాలిపెద్దలు

## తొర్నల్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతా సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్



నారాయణఖేడ్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ) సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం లోని తొర్నల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజల సహకారంతోగ్రామంలో ఎక్కడెక్కడ సమస్యలున్న గుర్తించి పరిష్కరిస్తానన్నారు. గ్రామంలోని ప్రతి కాలనిలో సీసీ రోడ్డు, లైట్లు, పచ్చని చెట్లు, పారిశుభ్రత కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఉపాధి కోసం ప్రత్యేక కృషి చేస్తానన్నారు. ఆలయాల వద్ద క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపడతామన్నారు. సమ్మర్లో గ్రామంలో నీటి కొరత లేకుండా చూస్తామన్నారు. గ్రామ అభివృద్ధి కోసం పెద్ద పీట వేస్తామన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా పనులు చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇండ్ల చుట్టుపక్కల కుటుంబం పరిశుభ్రంగా ఉంచే విధంగా కృషి చేసుకోవాలన్నారు. గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్ వినోద అంబోజి,వర్డు సభ్యులు గంగారాం, హాపెడ్, కె కె నర్సింలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం ప్రతిష్టాత్మ మహోత్సవం



మునిపల్లి ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి:మునిపల్లి మండలం లోని కంకోల్ మరియు ముగ్దుంపల్లి గ్రామ శివారులో గుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం ప్రతిష్టాత్మ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మునిపల్లి మండల మాజీ గ్రాజ పైతర మీనాక్షి సాయి కుమార్ మునిపల్లి మండల మాజీ ఎంపీపీ శైలజ శివశంకర్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కి గ్రామస్తులు ఘనంగా స్వాగతించగా ఆలయ కమిటీ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించి ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది, అలాగే ఆలయ కమిటీ పెద్దలకు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్ గ్రామ సర్పంచ్ సరళ దయానంద్ ఉప సర్పంచ్ శేఖర్ మండల నాయకులు పరశురాం గౌడ్ తాటిపల్లి మల్లేశం మౌలానా కుత్బుద్దీన్ ఆనంద్ మాజీ సర్పంచులు బోయిని అశోక్ ఎల్ల శంకర్ భాగన్ సర్పంచ్ విజయ భాస్కర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జంషీద్ పటేల్ , లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అఫ్సర్ బొడిశెట్టిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దత్తు ముదిరాజ్ , ఇబ్రహీంపూర్ శేఖర్ ,హెద్లాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ విజయ్ కుమార్ , నాయకులు సుల్తాన్,చిన్న, అక్బర్, ప్రశాంత్, గోరేమియా రాజు,సోషల్ మీడియా నాయకులు అఫ్సర్, శివ కుమార్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతి పరమేశ్వరుని కృపతో ప్రజలు చల్లంగా ఉండాలి.

## కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.



**పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం దర్శించుకున్న టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. నూతన చైర్పర్సన్. వాయిస్ చైర్ పర్సన్ లను సన్మానించిన పూర్వవిద్యార్థుల మిత్రబృందం.**

సదాశివ పేట ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి: పార్వతీ పరమేశ్వరుని కృపతో ప్రజలందరూ సల్లంగు ఉండాలని టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఆదివారంఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో కళ్యాణ కార్యక్రమాన్ని పూజారి బసవరాజ్ మంత్రోత్సవాలతో పూర్వ విద్యార్థుల మిత్రబృందం అధ్యక్షుడు గంట శివయ్య సభ్యులు ఏర్పాటు చేశారు ఈ కళ్యాణని కనిగిరిశంకర్ గౌడ్ దంపతులు మరియు వీరేశం దంపతులు కళ్యాణం జరిపించారుఇట్టి కళ్యాణ్ కార్యక్రమంలో టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. పట్టణ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ. ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ లు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివనామ స్మరణ లోనే మనశ్శాంతి లభిస్తుందని. ప్రతి ఒక్కరు దైవమార్గంలో నడుచుకోవాలి అన్నారు. ఆ పార్వతీ పరమేశ్వరుని కృపతో ప్రజలందరినీ చల్లంగా చూడాలని వేడుకుంటున్నామన్నారు. ఇలాంటి కళ్యాణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల మిత్రబృందం సభ్యులను అభినందించారు. కళ్యాణ మహోత్సవంలో. కాంగ్రెస్ నాయకులు చిరు. బిట్ల ప్రేమ్ కుమార్. రమేష్ గౌడ్. పూర్వ విద్యార్థుల మిత్రబృందం ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్. రవీందర్ .జనార్దన్. చిన్న పటేల్. శ్రీనివాస్ రెడ్డి. మాణిక్ రావు. మానయ్య. తదితర మిత్ర బృందం. పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ లకు సన్మానం మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొంది పదవి బాధ్యతలు చేపట్టిన చైర్ పర్సన్ ముని పల్లి అంజమ్మ సత్యనారాయణ. వైస్ చైర్ పర్సన్ రేణుక చిరులను కళ్యాణ కార్యక్రమముకు విచ్చేసిన పూర్వ విద్యార్థుల మిత్రబృందం సభ్యులు శాలువ పూల దండలతో సన్మానించి శుభాకాంక్షలుతెలియజేశారు.



# హిందూ ముస్లింల ఐక్యత కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అబుల్ కలాం ఆజాద్





## మెదక్ పురపాలక అధ్యక్షురాలు కానుగు రాధిక

మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 22: హిందూ ముస్లింల ఐక్యత కోసం ఎంతగానో కృషి చేసిన మహోన్నత వ్యక్తి, విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక పేర్కొన్నారు. భారత స్వతంత్ర సమరయోధుడు, విద్యావేత్త, భారతరత్న అవార్డు గ్రహీత అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పుర కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తులలో ఇతను ఒక్కరు. 1940- 1946 వరకు కాంగ్రెస్ అధ్యక్షులుగా, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి... విద్యారంగంలో పలు సంస్కరణలకు ఆయన శ్రీకారం చుట్టారు. ప్రధానంగా ఐఐటీ, విశ్వ విద్యాలయాల స్థాపనకు ఎంతగానో కృషి చేశారు. ఆల్ - హిలాల్, ఆల్ - బలాగ్ పత్రికల ద్వారా స్వతంత్ర ఉద్యమాన్ని ఉర్దూలో నడిపించిన మహోన్నతమైన వ్యక్తి అజాద్ అని వివరించారు. ఆయన విద్యారంగంలో చేసిన పలు సేవలకు గాను ఆధునిక భారత విద్యా వ్యవస్థ రూపకర్తలలో ఒకరిగా గుర్తించి, ఆయన మరణాంతరం భారతరత్న అవార్డును ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు.కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ అధ్యక్షులు చంద్రపాల్, కౌన్సిలర్ మన్సూర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, నాయకులు బొజ్జ పవన్, గోదల సాయి, సమీయుద్దీన్, అవారి శేఖర్, గాడి రమేష్, భవాని, లలిత, రాజేశ్వరి, ఓమర్, భరత్ గౌడ్ , దీపక్, దేవి సింగ్, నాగరాజు, కాజా, తదితరులు ఉన్నారు.

# 17 సంవత్సరాల తర్వాత ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22: శివ్వంపేట మండలం దొంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008--09 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయంగా సమావేశమయ్యారు.సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మధురానుభూతులను పంచుకున్నారు. 17 సంవత్సరాల అనంతరం ఒకేచోట కలుసుకోవడం అందరికీ ప్రత్యేక అనుభూతిని కలిగించింది.విద్యార్థి దశలో జరిగిన సంఘటనలు, తరగతి గదుల్లో గడిపిన సరదా క్షణాలు, ఉపాధ్యాయుల సూచనలు,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు---అన్నీ మళ్లీ కళ్లముందు ప్రత్యక్షమైనట్లు అనిపించిందని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులుమధుసూదన్,సోమశేఖర్,బిక్షపతి,శ్రీనివాస్,సౌభాగ్య,కృష్ణవేణి,ప్రమీల హాజరై పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల అభివృద్ధి పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ,జీవితంలో క్రమశిక్షణ,కృషి, సమయపాలన ఎంతో ముఖ్యమని సూచించారు.పూర్వ విద్యార్థులు కూడా తమ ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ, వారి మార్గదర్శకతే తమ విజయాలకు పునాది అని పేర్కొన్నారు. సమ్మేళనం సందర్భంగా పరిచయ కార్యక్రమం,అనుభవాల పంచుకోవడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కొందరు తమ విద్యార్థి దశలోని పాత ఫోటోలను ప్రదర్శించి అందరినీ ఆనందంలో ముంచేశారు. భవిష్యత్తులో పరస్పర సహకారంతో సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. గ్రామ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం అందించేందుకు సిద్ధమని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పాత బంధాలను మరింత బలపరచడమే కాకుండా కొత్త ఉత్సాహాన్ని నింపింది. చివరగా సమూహ ఫోటోలు తీసుకుంటూ,ఇలాంటి సమావేశాలను తరచుగా నిర్వహించాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని ముగించారు.